క్లుప్తంగా

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



ముత్తుకూరు : సినీ కవి వెంకటేశ్వర్లుకు సత్కారం

ముత్తుకూరు : ముత్తుకూరు పంచాయతీలోని బలిజపాళెం ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలు బుధవారం రాత్రి ఘనంగా జరిగాయి. ఎంఈఓలు మధుసూదన, హేమసుందర్‌లు పాల్గొని, పాఠశాల సాధించిన ప్రగతిని వివరించారు. హెచ్‌ఎం లలిత, ఉపాధ్యాయులు రైసాపర్వీన్, కృష్ణకుమార్, బ్రహ్మదేవి జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం తాన్య, ఎస్‌ఎంసీ చైర్మన్ దేవిక, గ్రామపెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సినీ కవి వెంకటేశ్వర్లును సత్కరించారు. విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

➡ **కోవూరు** : ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ విద్యను అందిస్తున్నట్లు విశ్రాంత డీఆర్వో పెంచలరెడ్డి, పారిశ్రామికవేత్త మేకల వెంకటేశ్వరరావు అన్నారు. పడుగుపాడు పంచాయతీ పరిధిలోని మూడు ప్రాథమిక పాఠశాలల వార్షికోత్సవాన్ని కోవూరు ఎంవీఆర్ గోదాముల సముదాయంలో సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



కోవూరు : చిన్నారులకు బహుమతుల ప్రదానం

‘పచ్చ’పాతం

- రూ.కోటి నిధులు టీడీపీ వార్డులకేనా..!
- చైర్‌పర్సన్, కమిషనర్‌ను నిలదీసిన వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి పనుల్లో పార్టీలు, వర్గం చూసేది లేదని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఎన్నికల సమయంలో పదేపదే చెప్పారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక పరిస్థితులు మారాయి. మనపార్టీ వాళ్లయితేనే సంక్షేమం, అభివృద్ధి.. లేకపోతే ఎలాంటి పనులు లేదనట్టుగా టీడీపీ నేతలు వ్యవహరిస్తున్నారు. ఇటీవల బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశం ఇందుకు వేదికగా మారింది. నగర పంచాయతీ పరిధిలో రూ.కోటి నుడా నిధులు వివిధ అభివృద్ధి పనులకు కేటాయిస్తే వాటిలో టీడీపీకి చెందిన పదిమంది కౌన్సిలర్లు వార్డులకే కేటాయించారు. ఈ విషయమై వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు షేక్.షాహుల్, బిట్రగుంట ప్రమీలమ్మ, షకీలా, యానాదిరెడ్డి, అనంతమ్మ తదితరులు కమిషనర్ బాలకృష్ణ, చైర్‌పర్సన్ సుప్రజలను ప్రశ్నించారు. దీనికి వారు సరైన సమాధానం ఇవ్వకపోగా మెజారిటీ సభ్యుల అభిప్రాయం మేరకే పనులకు సంబంధించిన నిర్ణయాలు తీసుకున్నామని చైర్‌పర్సన్ సుప్రజ తెలిపారు. దీనికి వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు స్పందిస్తూ తమ పార్టీ నుంచి గెలిచిన కౌన్సిలర్లను టీడీపీలోకి బలవంతంగా లాక్కొని మెజారిటీ గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. తాము కూడా అయా వార్డుల్లో ప్రజలు ఎన్నుకుంటేనే కౌన్సిలర్లమయ్యామని, తమ వార్డుల్లో అభివృద్ధి పనులు ఎందుకు జరగడం లేదని ప్రజలు ప్రశ్నిస్తే ఏం సమాధానం చెప్పాలో తెలియజేయాలని నిలదీశారు.

పట్టీపట్టనట్లు వ్యవహరించిన ఎమ్మెల్యే

కౌన్సిల్ సమావేశానికి హాజరైన కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి నగర పంచాయతీలో అన్ని వార్డులకు సమాన ప్రాధాన్యమివ్వాలన్న అంశాన్ని కూడా ప్రస్తావించలేదు. మొక్కుబడిగా సమావేశానికి హాజరై వెళ్లిపోయారు. దీంతో రూ.కోటి నిధులకు సంబంధించి చైర్‌పర్సన్, ఇతర టీడీపీ కౌన్సిలర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. తమ వార్డులకు సంబంధించిన డ్రెయిన్లు, మౌలిక సదుపాయాల కల్పన విషయంలో 38 పనులకు సమావేశంలో ఏకపక్షంగా ఆమోదం తెలుపుకున్నారు. దీంతో ఆరుగురు వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు సమావేశాన్ని బాయ్‌కాట్ చేసి బయటకు వెళ్లిపోయారు.



ఇటీవల జరిగిన కౌన్సిల్ సమావేశంలో అధికారులను ప్రశ్నిస్తున్న వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు

కమీషన్ల కోసమే పనుల ఆమోదం

టీడీపీ నాయకులు, కౌన్సిలర్లు కమీషన్ల కోసమే తమ వార్డులకు పనులు కేటాయించుకున్నారు. ప్రజలమీద ప్రేమతో కాదు. కౌన్సిల్‌లో ఆమోదం తెలిపిన పనులు చేయకుండా నిధులు మింగేందుకు సిద్ధంగా ఉన్నారు.

– యానాదిరెడ్డి, 12వ వార్డు కౌన్సిలర్

ప్రశాంతిరెడ్డి పట్టించుకోవాలి

కౌన్సిల్‌లో ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడంపై కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి కలుగజేసుకోవాలి. అన్ని వార్డులకు సమానంగా నిధులు కేటాయింపు జరిగేలా చూడటం ఎమ్మెల్యేగా ఆమె బాధ్యత.

– బి.ప్రమీలమ్మ, 16వ వార్డు కౌన్సిలర్

ప్రజలపై కక్ష సాధింపు సరికాదు



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో కులం, మతం, పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను చేపట్టాం. పట్టణంలో కూటమి ప్రభుత్వం ఏకంగా ప్రజలపై కక్షగట్టి టీడీపీ కౌన్సిలర్లు ప్రాతినిథ్యం వహిస్తున్న ప్రాంతాలకే నిధులు కేటాయించడం దారుణం. త్వరలోనే ప్రజలు తిరగబడే పరిస్థితి వస్తుంది.

– ప్రసన్నకుమార్‌రెడ్డి, కోవూరు మాజీ ఎమ్మెల్యే

అక్రమ సంపాదనే టీడీపీ నేతల లక్ష్యం

కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతోంది. అయినా ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదు, కొత్తగా పింఛన్లు, రేషన్ కార్డులు ఇచ్చింది లేదు. దీనికితోడు నగర పంచాయతీలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకుని అక్రమ సంపాదనే ధ్యేయంగా టీడీపీ నాయకులు వ్యవహరిస్తున్నారు.

– షేక్.షాహుల్, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్

ఇదేం పద్ధతి

నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశానికి ఆహ్వానించి, కనీసం తమ అభిప్రాయాలు కూడా వినకుండా నిర్ణయాలు తీసుకోవడం సరైన పద్ధతి కాదు. ప్రజా ప్రతినిధులు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరముంది.

– షేక్ షకీల, ఏడో వార్డు

దోచుకోవడంపైనే దృష్టి

అభివృద్ధి, సంక్షేమాన్ని మరిచిన కూటమి నాయకులు అవకాశం దొరికినా చోట్ల నిధులు బొక్కేందుకు దారులు వెదుకుతున్నారు. వీరు ప్రజలకు సేవ చేస్తారనే నమ్మకం లేదు.

– కె.అనంతమ్మ 15వ వార్డు కౌన్సిలర్

మౌలిక వసతుల కల్పనకు కృషి

తోటపల్లిగూడూరు : పంచాయతీల్లో మౌలిక వసతుల కల్పనకు అధికారులు కృషి చేయాలని ఎంపీపీ ఉప్పల స్వర్ణలత సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం బుధవారం జరిగింది. ఈ క్రమంలో అధికారులు పలు శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పంచాయతీల్లో మౌలిక వసతులు సరిగా లేక గ్రామీణులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయంలో పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వీడి గ్రామాల్లో తగిన మౌలిక వసతులతో పాటు కనీస సౌకర్యాలను కల్పించాలన్నారు. ముఖ్యంగా ఎండలు మండతున్న నేపథ్యంలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలన్నారు.

అధికారుల డుమ్మాపై సభ్యుల మండిపాటు

కాగా సమావేశానికి పలు శాఖల అధికారులు డుమ్మా కొట్టడంపై పలువురు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు మండిపడ్డారు. 21 శాఖల అధికారులు రావాల్సి ఉండగా 14 శాఖల అధికారులు మాత్రమే హాజరయ్యారు. దీంతో నరుకూరు ఎంపీటీసీ సభ్యుడు కొణతం రఘుబాబుతో పాటు పలువురు సభ్యులు, సర్పంచ్‌లు అధికారుల తీరును ఎండగట్టారు. గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు ఎంబేటి శేషమ్మ, వైస్ ఎంపీపీ చెరుకూరు శ్రీనివాసులునాయుడు, ఎంపీడీఓ వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

భూసార పరీక్షలతో బహుళ ప్రయోజనాలు

కొడవలూరు: భూసార పరీక్షలతో బహుళ ప్రయోజనాలున్నాయని కోవూరు ఏడీఏ డి.సుజాత తెలిపారు. మండలంలోని కొడవలూరు, గుండాలమ్మపాళెంలలో భూసార పరీక్షలపై రైతులకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూసార పరీక్షల వల్ల నేల స్వభావాన్ని తెలుసుకోవచ్చన్నారు. ఏఓ లక్ష్మి, ఏఈఓ పి.వెంకట్రావు, జెడ్పీఎస్ఎఫ్ ప్రతినిధి శ్రీకాంత్, వీఏఏలు కె.విష్ణుప్రియ, జి.కవిత, స్థానిక నాయకులు సురేష్, అమరేంద్రరెడ్డి, నాగేంద్రప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉపయోగకరం

మనుబోలు : భూసార పరీక్షలతో రైతులకు ఎంతో ఉపయోగమని మండల ఏఓ జహీర్ అన్నారు. మండలంలోని జట్లకొండూరు పొలాల్లో మట్టి నమూనాల సేకరణను బుధవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో 1,246 మట్టి నమూనాలు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. సిబ్బంది ఇర్షాద్, రైతులు పాల్గొన్నారు.

మత్స్యశాఖ అధికారిపై విచారణ

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: మండలంలోని మత్స్యశాఖ అధికారి పొట్టెయ్య అవినీతిపై మత్స్యశాఖ సహకార సంఘం ప్రెసిడెంట్ కామాక్షయ్య ఇటీవల కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం మత్స్యశాఖ కావలి ఏడీ శ్రీనివాసులు విచారణ జరిపారు. పాలకమండలి ఆధ్వర్యంలో జరగాల్సిన ఎన్నిక తదితర విషయాలపై ఆరా తీశారు. నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామని ఆయన వివరించారు.

వేడుకగా విగ్రహ ప్రతిష్ఠ



వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రసన్న

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : మండలంలోని నాగాయగుంట గ్రామంలో వెంకటేశ్వరస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ బుధవారం వైభవంగా జరిగింది. మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ రూరల్, పట్టణ కన్వీనర్లు చెర్లో సతీష్‌రెడ్డి, షాహుల్, నాయకులు బాలశంకర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో మజ్జిగ చలివేంద్రాన్ని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి బుధవారం ప్రారంభించారు. వేసవి దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వపరంగా అన్నిచర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

వేలంపాట వాయిదా

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: నగర పంచాయతీ పరిధిలోని వివిధ షాపులకు సంబంధించి నగర పంచాయతీ కార్యాలయంలో బుధవారం జరిగిన వేలంపాటను బీజేపీ, సీపీఎం నాయకులు అడ్డుకున్నారు. డిపాజిట్‌గా చెల్లించే నగదును పాటలు దక్కించుకున్న వారికి తిరిగి చెల్లించాలని కమిషనర్ బాలకృష్ణను డిమాండ్ చేశారు. డిపాజిట్ తిరిగి చెల్లించేది లేదని కమిషనర్ తెలపడంతో వారి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో వేలంపాటలు వాయిదా పడ్డాయి.

‘పది’లో బాలికలదే హవా



కె.సుమసాయి చరిత(586)



పి.చైత్ర(591)



భాను(591)



బార్గవ్(593)



నేహఫర్హత్(591)



డి.సంజన (580)



డి.మహిత (575)



నాగమౌనిక (574)



కె.సుమశ్రీ (574)



జి.భావన (589)



సుశీల్ (560)



జోత్స్న (557)

ముత్తుకూరు : పదో తరగతి పరీక్షల ఫలితాలు బుధవారం విడుదల కాగా బాలికలు అత్యధిక మార్కులు సాధించి, విజయపతాకం ఎగురవేశారు. ముత్తుకూరు జెడ్పీ హైస్కూల్ నుంచి 92 మంది పరీక్షలు రాయగా 54 మంది ఉత్తీర్ణులయ్యారు. బ్రహ్మదేవి హైస్కూల్ నుంచి 26కు 24 మంది, ఎంవీపాళెం హైస్కూల్‌లో 60కు 48 మంది, డమ్మాయపాళెంలో 16కు 12 మంది, ఈపూరు వెంకనపాళెంలో 46కు 34 మంది, కృష్ణపట్నంలో 51కు 41 మంది, ముత్తుకూరు గురుకుల పాఠశాల నుంచి 84కు 82 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇక ప్రైవేటుకు సంబంధించి వీబీఆర్ స్కూల్‌లో 80కు 79 మంది, రత్నం హైస్కూల్‌లో 121కి 121 మంది, సీవీఆర్ హైస్కూల్‌లో 63కు 63 మంది, డీఏవీ స్కూల్‌లో 20కు 20 మంది, శ్రీచైతన్యలో 59కు 57 మంది, అదానీ విద్యామందిర్‌లో 63కు 61 మంది ఉత్తీర్ణులయ్యారు.

మండల ఫస్ట్ సంజన

బ్రహ్మదేవి హైస్కూల్ నుంచి డి.సంజన 580 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానం సాధించింది. ఎంవీపాళెం హైస్కూల్ నుంచి దాసరి మహిత 575 మార్కులతో ద్వితీయ స్థానం, ముత్తుకూరు జెడ్పీ హైస్కూల్ నుంచి నాగమౌనిక 574 మార్కులు, బ్రహ్మదేవి జెడ్పీ హైస్కూల్ నుంచి కె.సుమశ్రీ 574 మార్కులతో తృతీయ స్థానం సాధించారు. అదానీ విద్యామందిర్ విద్యార్థిని భావన 589 మార్కులు, జాన్వికుమారి 585, మోహన వెంకటస్వరూప 575, షేక్.అజీమ్ 572, సూర్యాన్స్‌రాయ్ 566 మార్కులు సాధించి రికార్డు సృష్టించారు.

విద్యార్థులకు అభినందన

ముత్తుకూరు : ముత్తుకూరు జెడ్పీ హైస్కూల్ నుంచి పది పరీక్షల ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను బుధవారం హెచ్‌ఎం శ్రీనివాసులు, ఉపాధ్యాయులు అభినందించారు. పాఠశాలకు చెందిన నాగమౌనిక(574), శ్రీలేఖ(570), వికాస్(567)తో పాటు 500లకుపైగా మార్కులు సాధించిన మరో ఎనిమిది మంది విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

గతేడాది 82.07, ప్రస్తుతం 75.96 శాతం

పొదలకూరు : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు టెన్త్ ఫలితాల్లో సోమవారం సత్తా చాటారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మార్కులు సాధించారు. అయితే గతేడాది ఉత్తీర్ణత శాతంతో పోల్చి చూస్తే వెనుకబడినా ఉత్తమ మార్కులు సాధించారు. గతేడాది 82.07 శాతం ఉత్తీర్ణత సాధించగా ప్రస్తుతం 75.96 శాతం సాధించారు. పట్టణంలోని డీఎన్నార్ జెడ్పీ బాలికల పాఠశాల విద్యార్థిని ఎం.సాయిదేవిక 591 మార్కులు సాధించి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమ స్థానంలో నిలిచింది. ఇదే పాఠశాలకు చెందిన కె.సుమసాయి చరిత 586, ఎ.శ్రీజా 580 మార్కులు సాధించారు. తాటిపర్తి జెడ్పీహైస్కూల్ వీవీ తనిష్క 586, నాగసాయి 558, లక్ష్మీసాత్విక 546 మార్కులు సాధించారు. తోడేరు జెడ్పీహైస్కూల్లో ఎం.హర్షిణి 553, మధుప్రియ, రాహుల్ 540, మేఘనా 537 మార్కులు కైవసం చేసుకున్నారు. మరుపూరు జెడ్పీహైస్కూల్లో శివపార్వతి 525 మార్కులు, మహ్మదాపురంలో లక్ష్మీప్రియ 539, పృథ్వీరాజ్ 528, సంతోష్, సాయిశ్రీ 527 మార్కులు సాధించారు. విరువూరు జెడ్పీహైస్కూల్లో ఎ.లహరి 576, పూర్ణిమ 559, సన్నీ 522 మార్కులు, అమ్మవారిపాళెం జెడ్పీహైస్కూల్లో రాకేష్ 520 మార్కులు, ఇనుకుర్తి జెడ్పీహైస్కూల్లో వైష్ణవి 559, జీవన్‌కుమార్ 509, వెంకటేష్ 502 మార్కులు కైవసం చేసుకున్నారు. నావూరు జెడ్పీహైస్కూల్లో సిరి 464, మొగళ్లూరు జెడ్పీ హైస్కూల్లో ఎంఎస్ హర్షవర్ధన్‌రెడ్డి 515, షేక్ దిల్‌షాద్ 500, కీర్తికా 493 మార్కులు, పొదలకూరు డీఎన్నార్ జెడ్పీ బాయ్స్ హైస్కూల్లో జి.శ్రీనివాసులు 582, వెంకటగణేష్ 572, మస్తాన్‌షరీఫ్ 545 మార్కులు సాధించారు.

➡ పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు టెన్త్ ఫలితాల్లో తమ ప్రతిభను కనపరిచారు. వరదాపురం శ్రీసాయినాథ్ స్కూల్‌లో భాను 591, హేమంత్ 590, హర్షవర్ధన్‌రెడ్డి 589 మార్కులు సాధించారు. అమరావతి స్కూల్లో పి.చైత్ర 591, ప్రణీతిక, లక్ష్మీప్రియ 586 మార్కులు సాధించారు. డాన్‌బోస్కో స్కూల్లో ఎస్.నీరజాక్షి 593, సునందన, రెహానిస్‌ఫర్ 591, సాయిసిరి 590 మార్కులు కైవసం చేసుకున్నారు. నాగార్జున స్కూల్లో హనీఫా 556, లీలాకుమార్ 529, సాయిలిఖిత్ 519 మార్కులు సాధించారు. గాయత్రీ స్కూల్లో సిరివల్లి 579, లక్ష్మీకల్యాణి 571 తెచ్చుకున్నారు. విజేత స్కూల్లో సందీప్ 579, వెంకటహేమంత్ 571, యశ్వంత్‌సాయి 533 మార్కులు, చైతన్యలో వాసవి 589, హజీరా 581, నిషాంత్ 574 మార్కులు సాధించారు. ప్రైవేటు స్కూళ్లకు సంబంధించి 83.97 శాతం ఉత్తీర్ణత వచ్చినట్లు ఎంఈఓ రేణుకా వెల్లడించారు.

మనుబోలులో 57 శాతం

మనుబోలు : పది ఫలితాలకు సంబంధించి మండలంలోని ఆరు ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో 57 శాతం ఉత్తీర్ణత వచ్చినట్లు ఎంఈఓ రమేష్‌కుమార్ తెలిపారు. మొత్తం 196 మంది పరీక్షలు రాయగా 112 మంది ఉత్తీర్ణులయ్యారు. మనుబోలు హైస్కూల్లో 62 మందికి 47, బాలికల హైస్కూల్లో 33 మందికి 12, మడమనూరు హైస్కూల్లో 33 మందికి 16, అక్కంపేట హైస్కూల్లో 14 మందికి 12, వీరంపల్లి హైస్కూల్లో 22 మందికి 16, బద్దెవోలు హైస్కూల్లో 35 మందికి 16 ఉత్తీర్ణత సాధించారు. శుశృత ప్రైవేటు పాఠశాలలో 14 మందికి 13 ఉత్తీర్ణులయ్యారు. కాగా మనుబోలు హైస్కూల్ విద్యార్థినులు లక్ష్మిసాహిత్య 571, కె.మౌనిక 570 మొదటి రెండు స్థానాల్లో నిలిచారు. అలాగే మడమనూరు జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన నేహ 558 మార్కులతో మూడో స్థానం సాధించింది. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులను మనుబోలు జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం డేవిడ్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఇందుకూరుపేటలో 70 శాతం

ఇందుకూరుపేట : పది పరీక్షల్లో మండలంలో 70 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ వెంకటేశ్వరనాయక్ వెల్లడించారు. మొత్తం 395 మంది విద్యార్థులు 277 మంది ఉత్తీర్ణులైనట్లు ఆయన వివరించారు. పల్లిపాడు ప్రభుత్వ పాఠశాలలో 50కి 43 మంది, ముదివర్తిపాళెంలో 52కు 34 మంది, గంగపట్నంలో 36కు 29 మంది, మైపాడు ఆశ్రమ పాఠశాలలో ఆరుగురికి నలుగురు, నరసాపురంలో 79కి 69 మంది, కొమరికలో 25కి 22 మంది, ఆదెమ్మసత్రంలో 25కి 11 మంది, ఇందుకూరుపేట బాలికల పాఠశాలలో 25కి 19 మంది, ఎంకేఆర్ ఉన్నత పాఠశాలలో 16కి ఆరుగురు, కొత్తూరులో 81కి 40 మంది పాస్ అయినట్లు ఎంఈఓ వివరించారు. కాగా ఇందుకూరుపేటలోని గురుకుల పాఠశాలలో 20 మందికి ఐదుగురు మాత్రమే ఉత్తీర్ణత సాధించారు.

➡ నరసాపురం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి జి.బార్గవ్ 593 మార్కులతో మండలంలో మొదటి స్థానం సాధించారు. అలాగే ముదివర్తిపాళెం ఉన్నత పాఠశాల విద్యార్థిని నేహాఫర్హత్ 591 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది.

➡ **కొడవలూరు** : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పదో తరగతిలో ప్రతిభ కనబరిచారు. నార్తురాజుపాళెం హైస్కూల్ విద్యార్థులు ఎస్.సుశీల్ 560, బి.కావేరి 559 సాధించి మండలంలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. యల్లాయపాళెం హైస్కూల్‌కు చెందిన డి.జోత్స్న 557 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారు. వీరిని ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు డి.ఓబులేసు, ఎ.మోహన రామలింగయ్య బుధవారం ప్రత్యేకంగా అభినందించారు.

➡ **కోవూరు** : మండల పరిధిలో మొత్తం 511 మంది పదో తరగతి పరీక్షలు రాయగా 317 మంది ఉత్తీర్ణత సాధించారు. కోవూరు పచ్చిపాల రామనాథమ్మ జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో చదువుతున్న వేద నక్షత్ర 579 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. కాగా కోవూరు రత్నం స్కూల్లో ఇందుప్రియ (597) మార్కులతో రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపింది.



ముత్తుకూరు జెడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు అభినందన



ఇందుకూరుపేట: నరసాపురంలో విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం నాగేశ్వరరావు



పొదలకూరు: శ్రీనివాసులుకు అభినందన



విరువూరు జెడ్పీహైస్కూల్ విద్యార్థులు



మనుబోలు : తొలి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులతో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు



మనుబోలు : తల్లిదండ్రులతో లక్ష్మీసాహిత్య(571)



కొడవలూరు : కావేరి(559)ని అభినందిస్తున్న హెచ్‌ఎం ఓబులేసు

టీపీగూడూరులో 78 శాతం

తోటపల్లిగూడూరు : పదో తరగతి ఫలితాలకు సంబంధించి మండలంలో 78 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ఆయన బుధవారం మాట్లాడుతూ మండలంలోని చిన్నచెరుకూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో 21కి 17 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. అలాగే చెన్నపల్లిపాళెం ఉన్నత పాఠశాలలో 96కి 59 మంది, తోటపల్లిగూడూరులో 68కి 51 మంది, ఈదూరులో 52కు 45 మంది, వరిగొండలో 36కు 34 మంది, కోడూరులోని అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాలలో 79కి 72 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. కాగా తోటపల్లిగూడూరు ఉన్నత పాఠశాలకు చెందిన జోషిక 585 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచిందని, ఈదూరు ఉన్నత పాఠశాలకు చెందిన శ్రీతేజ 564, లక్ష్మి 563 మార్కులు సాధించి రెండు, మూడు స్థానాల్లో నిలిచారన్నారు.



జోషిక(585)



శ్రీతేజ(564)



లక్ష్మి(563)

వెంకటాచలంలో 76 శాతం

వెంకటాచలం : పదో తరగతి ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 76 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలో ఎనిమిది జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో 394 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 299 మంది ఉత్తీర్ణులయ్యారు. అదేవిధంగా మూడు రెసిడెన్షియల్ స్కూల్స్‌లో మొత్తం 156 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, 145 మంది (93శాతం) ఉత్తీర్ణత సాధించారు. గొలగమూడిలోని జ్యోతిరావు పూలే బీసీ బాలికల పాఠశాల విద్యార్థినులు బి.పూజిత(588), ఎస్.హారిక(586), నందిని (585) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు.



బి.పూజిత (588)



ఎస్.హారిక (586)



నందిని (585)

సర్కార్ విద్యార్థినికి 591 మార్కులు



ఎం.సాయిదేవకి

పొదలకూరు : కార్పొరేట్ స్కూళ్లకు తీసిపోని విధంగా సర్కార్ పాఠశాల విద్యార్థిని సాయిదేవకి టెన్త్‌లో ఉత్తమంగా రాణించింది. మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమ స్థానంలో నిలిచింది. పట్టణంలోని డీఎన్నార్ జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని సాయిదేవకి 591 మార్కులను సాధించింది. తండ్రి పట్టణంలోని ఓ షోరూమ్‌లో చిరుద్యోగం చేస్తుండగా తల్లి గృహిణిగా ఉన్నారు. పాఠశాల హెచ్‌ఎం ఫెర్సిస్, ఉపాధ్యాయులు సాయిదేవకిని అభినందించారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

పొదలకూరు : స్థానిక డీఎన్నార్ జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఎంఈఓ-1 రేణుక బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాడు-నేడులో భాగంగా వాటర్ ప్లాంట్ మంజూరైనట్టు వెల్లడించారు. ఎంఈఓ-2 శోభనాద్రి, హెచ్‌ఎం ఫెర్సిస్, ఉపాధ్యాయుడు నాగిరెడ్డి, నాయకులు మల్లికార్జుననాయుడు, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇళ్లను పూర్తి చేసుకోవాలి

ఇందుకూరుపేట : లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని గృహనిర్మాణ శాఖ ఈఈ ఎంవీ మోహన్‌రావు కోరారు. మండలంలోని ఇందుకూరుపేట, కొత్తూరు, కొమరిక, మైపాడు తదితర గ్రామాల్లోని ప్రభుత్వ ఇళ్ల నిర్మాణాలను ఆయన బుధవారం పరిశీలించారు. లబ్ధిదారులు వేగంగా నిర్మించుకునేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.

డిగ్రీ పరీక్షలకు 12 మంది హాజరు

వెంకటాచలం : విక్రమసింహపురి యూనివర్సిటీ(వీఎస్‌యూ) పరిధిలోని అనుబంధ కళాశాలల్లో బుధవారం నిర్వహించిన డిగ్రీ రెండో సెమిస్టర్ పరీక్షలకు 12 మంది విద్యార్థులు హాజరయ్యారని వీఎస్‌యూ పరీక్షల నిర్వహణాధికారి డాక్టర్ ఆర్.మధుమతి తెలిపారు. మొత్తం 13 మందికి 12 మంది హాజరై, ఒక విద్యార్థి గైర్హాజరయ్యారని తెలియజేశారు.

వేసవి సెలవుల కోలాహలం



పొదలకూరు : పాఠశాలలకు వేసవి సెలవులు ఇవ్వడంతో విద్యార్థులు బుధవారం ఉత్సాహంగా ఇళ్లకు వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు గురువారం నుంచి వేసవి సెలవులను ప్రకటించింది. దీంతో హాస్టల్ విద్యార్థులు సెలవుల్లో సొంత ఊర్లో గడిపేందుకు కేరింతలు కొడుతూ బయలుదేరారు.